# 10

## సంఘము :

# దాని ఐక్యత

### ఐక్యత నిర్వచింపబడింది

1. **కొరింథీయుల యొద్దనుండి పౌలు అడిగిన నాల్గు సంగతులను పేర్కొనుము (1 కొరింథీ. 1:10).**
   అప్పుడు ఏకీభావము దేనియందు ఆధారపడియున్నది?
2. **ఐక్యతలోని దీవెనను గూర్చి దావీదు ఏమన్నాడు (కీర్తన. 133:1)?**
3. **ఏకత్వానికిని, కలిసియుండడానికిని మధ్యగల వ్యత్యాసాన్ని చూపు.**
   ఎ. ఏకత్వంలేని కలిసియుండడానికి ఒక ఉదాహరణనిమ్ము.
   యూనియన్ మీటుంగులో అనేక మతశాఖలు కలిసియుండవచ్చు, అయితే అందులో ఏకత్వం లేకుండపోతుంది.
   బి. దీనిని యింకను ఉదహరించు.
   ఎ, బి, సి, డి అనే మతశాఖలు ఉజ్జీవపు యూనియన్‌లో చేరియుండవచ్చు. అక్కడ అయిదువందల మంది మార్పు పొందినవారున్నారు. వీరిలో నాల్గువందల మంది ఆ ఉజ్జీవపు ముగింపు సమయంలో విభజింపబడ్డారు. ఇంతకు ముందుగానే ఈ ఐక్య కూడిక విభజింపబడియుండలేదా? గనుక, ఈ ఐక్య కూడికలు క్రైస్తవ ఏకత్వాన్ని తెస్తాయా?
   సి. ఆ అయిదువందల మంది మార్పు పొందినవారు విభాగింపబడడానికి యిష్టపడడం లేదు. వారు ఏమైయుంటారు?

### ఏకత్వం యొక్క ఆవశ్యకత ఎందుకు?

1. **ప్రభువైన యేసు ప్రార్థించింది దేనికొరకు (యోహాను 17:20–22)?**
2. **కొరింథీయులు ఎలా ఉండాలని పౌలు బతిమాలాడు (1 కొరింథీ. 1:10)?**
3. **అందరు ఎలా ప్రవర్తించి ఐక్యతను కాపాడుకోవాలి (ఎఫెసీ. 4:1–3)?**
4. **లోకమందలి మత సంబంధమైన విభజనలు నమ్మక ద్రోహాన్ని ఎలా కలిగిస్తాయి (యోహాను 17:21)?**
5. **మత ప్రపంచం యొక్క ఏకత్వము మిక్కిలి పెద్ద ఖర్చులను తొలిగిస్తాయి?**
6. **పౌలు విభజనను ఎలా ఖండిస్తున్నాడు (1 కొరింథీ. 1:13; 3:3, 4; రోమా 16:17, 18)?**

## ఏకత్వానికి ఆధారము

| అవసరం లేని వీటిని తొలగించు: | అవసరమైన వీటిని ఉంచు: |
|---|---|
| 1. మానవ సిద్ధాంతాలు, | 1. బైబిలు |
| ఎ. క్రమాలు | |
| బి. విశ్వాస ప్రమాణాలు | |
| సి. చిన్న పుస్తక సంగ్రహాలు | |
| డి. మాన్యూల్స్ | |
| 2. మతశాఖల పేర్లు | 2. బైబిలు పేరు |
| 3. మతశాఖల సంఘాలు | 3. బైబిలు సంఘము |
| 4. మతశాఖల సంబంధమైన బాప్తిస్మం – విధానాలు,నమూనాలు, అంశాలు | 4. క్రొత్త నిబంధన బాప్తిస్మం – కార్యం, నమూనా, అంశాలు |

## తీర్మానాలు

**1.** మానవ సిద్ధాంతాలు మాన్యూల్స్ ఎలా అవసరం లేనివైయున్నాయో చూపు.
**2.** బైబిలు సంపూర్ణంగా అవసరమన్న విషయాన్ని చూపు (2 తిమోతి 3:16, 17).
**3.** మతశాఖల పేర్లు ఎలా అవసరమో చూపు.
**4.** బైబిల్లో కన్పించే పేర్లమీద అందరు ఎలా ఏకమైయుండగలరో చూపు.
**5.** మతశాఖలవారు యిచ్చే బాప్తిస్మం ఎలా విలువలేనిదైయుందో ఉదహరించు.
**6.** ఏదైన మతశాఖలకు సంబంధించిన దానిపై క్రైస్తవ ఏకత్వం అసాధ్యమని యిప్పుడు ప్రదర్శించి చూపు.
**7.** క్రీస్తు ప్రార్థించిన ఏకత్వం పొందడానికి, ఏమి తీసివేయబడాలి? ఏది ఉంచుకొని తీరాలి? పై చూపించిన పట్టీని పఠించు.

## పౌలు యొక్క నిరూపణ – క్రైస్తవ వేదిక (ఎఫెసీ. 4:4-6)

**1.** ఆరాధనకు సంబంధించి, ఏమి ఉండి తీరాలి? ................. ఒక్క దేవుడు
**2.** అధికారానికి సంబంధించి, ఏది ఉండవలసి ఉంది? ........... ఒక్క ప్రభువు
**3.** నిర్వహణకు సంబంధించి, ఏది ఉండవలసి ఉంది? ............ ఒక్క శరీరం
**4.** జీవితానికి సంబంధించి, ఏది మూలమై ఉండాలి? ............... ఒక్క ఆత్మ
**5.** ఉపదేశానికి సంబంధించి, ఏ సిద్ధాంతం ఉండి తీరాలి? ..... ఒక్క విశ్వాసం
**6.** ఆచరణకు సంబంధించి, ఏది ఉండి తీరాలి?................. ఒక్క బాప్తిస్మం
**7.** ఉద్దేశానికి సంబంధించి, ఏది ఉండాలి? ........................ ఒక్క నిరీక్షణ